31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 26 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## ప్రతి కట్టడాన్ని గణన చేయాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** జనాభా గణనలో ప్రతి కట్టడాన్ని గణన చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అధికారులు, సిబ్బందికి సూచించారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఇషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ నిర్వహిస్తున్న జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల గణన జగిత్యాల మున్సిపల్, జగిత్యాల రూరల్ మండలాల ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ ను జిల్లా అదనపు కలెక్టర్, అడిషనల్ ప్రిన్సిపాల్ సెన్సెస్ ఆఫీసర్ బిఎస్ లత పరిశీలించి జన గణన దేశ భవిష్య ప్రయోజనాల కొరకు ఆయా సంక్షేమ పథకాల కొరకు, ప్రణాళిక కు ఈ జన గణన 2లో

## మర మనిషి మాటను కవిత ఉపసంహరించుకోవాలి

◆రాష్ట్రానికి పట్టిన పీడ, శనిని తొలగించేందుకు ఉద్యమించాలి

◆మాజీ మంత్రి,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** మర మనిషి మాటను కవిత ఉప సంహరించుకోవాలని, రాష్ట్రానికి పట్టిన పీడ,శనిని తొలగించేందుకు ఉద్యమించాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపి కవిత పార్టీ ఏర్పాటు సందర్భంగా కేసీఆర్‌తో ఉన్న అనుబంధం,ఆత్మీయతను మరిచి, కుటుంబ సభ్యురాలిగానే కాకుండా, ఉద్యమనేత అయిన కేసిఆర్‌ను మర మనిషి అనటం సరికాదన్నారు. 2001 లో కేసిఆర్ ఎమ్మెల్యేగా,డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీ నీ స్థాపించి సమాజాన్ని జాగృతం చేసి, అన్ని పార్టీలను ఏకం చేసి తెలంగాణ సాధించారన్నారు.కేసీఆర్‌తో మాత్రమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని, కవిత కూడా తెలంగాణ ఉద్యమ బలోపేతానికి జాగృతి ద్వారా, ప్రజలను జాగృతం చేశారన్నారు. బిఆర్ఎస్ తో విభేదాలు రావచ్చని, గత వాస్తవాలను విస్మరించడం సరైంది కాదన్నారు.కేసిఆర్ వంటి గొప్ప మనసున్న మనిషిని మర మనిషిగా పేర్కొనడం సరి కాదన్నారు. కేసీఆర్ కు హృదయం లేకుంటే ఇవాళ తెలంగాణ రాష్ట్రం లేదని,కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి,ఆర్డిఎస్ తోపాటు, మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి పథకాలను ఊహించ లేదన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యం కాలేని పరిస్థితిలో ప్రాణహిత నది జలాల వినియోగానికి మేడిగడ్డ, అన్నారం,సుందిల్ల బ్యారేజ్‌తో రాష్ట్రవ్యాప్తంగా నీరు సరఫరాకు మార్గం సుగమమైందన్నారు.కవిత ఐదు హామీలను ప్రకటించారని,వాటిలో ప్రత్యేకత ఏముందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ విద్యాకు ప్రాధాన్యం ఇచ్చారని, ఉచిత విద్యా కల్పించేందుకు ఫీజు రీయింబర్స్మెంట్,బలహీన వర్గాలకు, మైనారిటీలకు ఎస్సీ,ఎస్టీలకు గురుకులాల ఏర్పాటు చేశారని, ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించారన్నారు. మన ఊరు మన బడి రూపొందించి ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన చేపట్టారని, ప్రతి జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేశారన్నారు. రైతు బంధు పేరిట ఎవరైనా ఉచితంగా పెట్టుబడి సాయం అందజేస్తామని ఊహించ లేదని, రైతు కుటుంబాల్లో రైతు బీమాతో ఆత్మస్థైర్యం నింపారన్నారు. కేసీఆర్‌తో కలిసి ప్రయాణం చేసి,ఆయన ఉద్యమ స్ఫూర్తి తో నాయకురాలిగా ఎదిగి,తప్పు పట్టడం సరికాదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనీ కేసీఆర్ తపన 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

◆జగిత్యాల ఏఎంసి కార్యవర్గ ప్రమాణస్వీకారం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఏప్రిల్ 25 :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పొన్నాల గార్డెన్లో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల ఏఎంసి చైర్మన్ గా గడ్డం నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ గా సయ్యద్ అఖిల్, డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేయగా, వారిని మంత్రి, ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. అనంతరం మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని, రైతులు తమ పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ఏఎంసిల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల 2లో

## రైతులు లాభదాయక పంటలపై దృష్టి సారించాలి

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 25 :** రైతులు లాభదాయక పంటలపై దృష్టి సారించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది మొదటి నుండి వ్యవసాయ కుటుంబమని, వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల సాగు పెంచడానికి క్వింటాల్‌కి 500బోనస్ ఇస్తుందని, రైతులు దొడ్డురకం వడ్లసాగు చేయకుండా ఇతర పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు.ప్రభుత్వం అంటే ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రమే కాదని రైతులు ప్రజలు కూడా ప్రభుత్వంలో భాగమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కలకు 2400 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపు కుంటుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల ?కు రూ.800 నష్టం భరించాల్సి వస్తుందన్నారు. రైతులకు ఇబ్బంది కాకుండా మక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని,రైతుకు పెట్టుబడి సాయంగా రెండో విడత రైతుబంధు నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు.రోళ్ల వాగు ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని,రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని తద్వారా ఆదాయం 2లో

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

◆సన్నరకాలు సాగు చేయాలి

◆ప్యాడీ క్లీనర్లు వినియోగించాలి

◆జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

◆సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ మెప్మా కొనుగోలు కేంద్రంలో పరిశీలన



**చురకలు ప్రతినిది సిరిసిల్ల, ఏప్రిల్ 25 :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మెప్మా ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు.టార్పాలిన్లు, గన్ని సంచులు, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపు.. ఆన్లైన్లో వివరాల నమోదు పై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు 2లో

## సీఎం,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత జయంతి ఉత్సవాన్ని ప్రభుత్వ పండగ నిర్వహించేందుకు బినిర్ణయం తీసుకున్న సందర్భంగా శనివారం ధర్మపురి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, ఆర్యవైశ్య నాయకురాలు కాల్వ సుజాతల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు జక్కు రవీందర్ కౌన్సిలర్ జక్కు పద్మ, నాయకులు గునిశెట్టి రవీందర్,సిర్ప రాజేందర్, బద్రి,గందే శ్రీనివాస్, నలుమసు సంతోష్,గోలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రోటోకాల్ రచ్చ

**చురకలు విలేకరి,మల్లాపూర్,ఏప్రిల్ 25 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ప్రోటోకాల్ రచ్చ శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ప్రోటోకాల్ ప్రకారం కొబ్బరికాయ కొట్టాలని ఎలాంటి అధికారం లేనప్పటికీ కొబ్బరికాయలు ఎలా కొడతారనే విషయమై ఇరువురి మధ్య వాగ్వివాదంతో పాటు తోపులాటకు దారితీసింది.ఈ క్రమంలో ఇరువురిని స్థానికులు శాంతిపజెసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## రైతులు లాభదాయక పంటలపై దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...**పొందుతారన్నారు.రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల ద్వారా సాగు మెలకువలు తెలుసుకొని నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించుకోవాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రామచంద్రరావు, ఎంపీడీవో భీమేశ్, ఎమ్మార్వో సుజాత, సర్పంచ్ హరీష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నవీన్‌రావు,నారపాక రమేష్,రవి,బీర్పూర్ ఆలయ ఛైర్మెన్ శ్రీనివాస్,సర్పంచులు సుశీన్,రాజకుమార్,లక్ష్మణ్, శేఖర్,శ్రీనివాస్, సతీష్, సురేందర్,సాగర్,ఏపిఎం, అధికారులు,ఉప సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని సూచించారు.పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**

సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రైతులు లాభదాయకమైన పంటలు పండించేలా ఏఎంసి కార్యవర్గం ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రభాగాన నిలవాలి

**-మహిళా శిశు సంక్షేమంపై గ్రామ గ్రామానా అవగాహన కల్పించండి**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 :** ఈనెల 27వ తేదీ నుంచి మే 2 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత రక్షణ సంక్షేమంపై వారం రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన ఉంచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మహిళాశిశుసంక్షేమ శాఖకు సంబంధించిన అన్ని పథకాలు కార్యక్రమాలపై గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రజలకు అవగాహన పెంపొందించాలని సూచించారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బాలల భద్రత రక్షణ సంక్షేమ వారం కార్యక్రమాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సఖి స్వధార్ చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతంపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాలల భద్రత రక్షణ సంక్షేమ వారం కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమంలో సిడిపిఓల పాత్ర కీలకమని అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ మాతాశిశు సంరక్షణ విషయంలో అత్యుత్తమ సేవలందించాలని సూచించారు.పట్టణాలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.తద్వారా వారంతా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతానికి తగిన సహాయ సహకారాలు అందిస్తారనీ ప్రభుత్వ లక్ష్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పక్కా ప్రణాళికతో కార్యక్రమం విజయవంతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సైబర్ మోసాలు డ్రగ్ నియంత్రణ చిన్నారులపై వేధింపుల నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లను అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి డిపిఓ జగదీశ్వర్ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ యాదవ్ సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి,సిడిపివోలు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కట్టడాన్ని గణన చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** ఉపయోగపడుతుందని కావున ప్రతి కట్టడాన్ని కచ్చా గానీ పక్కా గాని శిథిలావస్థలో ఉన్న దేనిని కూడా వదిలి వేయకుండా అన్నింటినీ గణన చేయాలని ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేయటానికి సూపర్వైజర్లు, ఛార్జ్ ఆఫీసర్లు ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. నేటి నుండి మొదలయ్యే స్వీయ గణన ప్రతి ఉద్యోగి చేయాలని, ఇతరులతో చేసేలా ప్రోత్సహించాలని, ఈ ఇండ్ల గణన ను మన పాఠశాల ల విద్యార్థుల నమోదు పెంచుకునె ఎందుకు ఉపయోగించుకోవాలని, డ్రాప్ట్ లను గుర్తించి వారిని పాఠశాలలకు తిరిగి రప్పించేందుకు ఉపయోగించుకోవాలని తెలిపారు. పి ఆర్ టి యూ అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ అదనపు కలెక్టర్ బిఎస్.లత ఉపాధ్యాయులకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ మనకు సపోర్టివ్ గా ఉంటున్నారని, ఉపాధ్యాయులందరూ కూడా ఇండ్ల గణన కూడా సరియైన కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ షాదాబ్ హకీమ్, ఇషా స్కూల్ కరస్పాండెంట్ కంది కైలాసం, ఫీల్డ్ ట్రైనర్లు మచ్చ రాజశేఖర్, కస్తూరి శ్రీధర్, రాజేందర్, హరికిరణ్, కొక్కుల రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు సన్మానం



**చురకలు విలేఖరి, కరీంనగర్, ఏప్రిల్, 25 :** కరీంనగర్ పట్టణంలో శనివారం రోజు కరీంనగర్ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఎల్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం అడ్మిషన్ అధికారి అహ్మద్ హుస్సేన్ లకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారిని మొదటిసారి కలిసిన సందర్భంగా జిల్లా సూపర్డెంట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎల్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం అడ్మిషన్ ఆఫీసర్ అహమ్మద్ హుస్సేన్ లకు శాలువాలతో సన్మానం ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వైద్య విధానం పరిషత్ హాస్పటల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలి ప్రమోషన్లకు సంబంధించిన సీనియార్టీ ప్రకారం రోస్టర్ ప్రకారం వెంటనే ప్రమోషన్లు ఉద్యోగులకు ఇవ్వాలి ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ సమస్యలు ఏదైనా ఉంటే వెంటనే అవి కూడా పరిష్కరించాలి గతంలో నియామకాలలో పనిచేసిన అటెండర్లు చాలా మట్టు వరకు పదవి విరమణ పొందిన ఖాళీలలో కాంట్రాక్ట్ అటెండర్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయడానికి చర్యలు చేపట్టాలని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు విద్యా ఆరోగ్య శాఖలో ఎటువంటి సమస్యలు పెండింగ్లో లేనట్టుగా చేయాలి. వైద్య విధాన పరిషత్ లో కొన్ని సంవత్సరాలుగా పనిచేసే పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను వెంటనే తయారు చేయించి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సమర్పించి ఆ ఉద్యోగులను ఆదుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు వైద్య విధాన పరిషత్ ఏరియా కరీంనగర్ హుజురాబాద్ మానకొండూరు జమ్మికుంట చొప్పదండి ప్రాంతాల ఏరియా హాస్పిటల్ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేసి వారికి నెల నెల జీతం అందినట్లు చర్యలు చేపట్టాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ జిల్లా డిస్టిక్ కోఆర్డినేటర్ ఎల్ కృష్ణ ప్రసాద్ కు అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం అడ్మిషన్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

## మర మనిషి మాటను కవిత ఉపసంహరించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**పడుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి రైతు భరోసా 15వేలు అందిస్తామని, తులం బంగారం ఇస్తామని,అమలు చేయడం లేదన్నారు.కేటీఆర్ ఐటీ మంత్రిగా హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కృషి చేశారని, కాంగ్రెస్ పాలనలో జాబ్ క్యాలెండర్ కు దిక్కు లేదన్నారు. రూ.2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినవాళ్ళు దిక్కులేదని, కేవలం 17 వేల ఉద్యోగాలు భర్తీ చేశారని, మాజీ ఎంఇ కవిత 4లక్షల ఉద్యోగాలు ఇస్తామంటున్నారని,ఉద్యోగాల భర్తీలో కేసీఆర్‌కు ఉన్న నిబద్ధత ఎవరికి లేదన్నారు.ఎస్టీలకు కేంద్రానికి సంబంధం లేకుండా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ 6 శాతం నుండి 10శాతానికి రిజర్వేషన్ పెంచారన్నారు.రాష్ట్రంలో సుస్థిర శాంతిభద్రతలు రూపొందించారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అధికార పార్టీ పై మీ లక్ష్యం ఉండాల్సి ఉండగా, పక్క పార్టీ పై లక్ష్యం ఉంటుందా.. అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో రేపటి నుంచి ఆన్ లైన్ జనాభా లెక్కలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 :** తెలంగాణలో తొలిసారిగా జనాభా లెక్కలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది.రాష్ట్రవ్యాప్తంగా జనాభా లెక్కల షెడ్యూల్ ను తెలంగాణ రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి ప్రకటిం చారు.జనగణన రెండు దశల్లో జరగనుంది.మొదటి దశలో ఏప్రిల్ 26 నుంచి మే 9 వరకు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి.ఆ తర్వాత మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారు.తుది దశలో ఫిబ్రవరి 9,2027 నుంచి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగణన నిర్వహిస్తారు.జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది.

# రైతులు గిట్టుబాటు ధరలు పొందేందుకే కొనుగోలు కేంద్రాలు

**-ఇబ్రహింపట్నం మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (25) :** రైతులు గిట్టుబాటు ధరలు పోందెందుకే కోనుగోలు కేంద్రలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ఎర్పాటు చేసిందని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో సహకారసంఘ అద్వర్యం వరి దాన్య కొనుగోలు కేంద్రాలను స్దానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సిఇఓ మంత్రి సతిష్ లతో కలిసి ప్రారంభించారు. అనతరం బస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకొని మద్దతు ధర పొందాలన్నారు, కొనుగోలు కేంద్రాల్లో అ న్ని రకాల సౌకర్యాలు కల్పించేల చుస్తామని, రైతులు వరి దాన్యం ఏ గ్రేడ్ ధాన్యానికి రుపాయలు 2389/-,కామన్ గ్రేడ్ ధాన్యానికి రుపాయలు2369/-,సన్న రకం వరి ధాన్యానికి 500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సహకారసంఘ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పైన రైతులకు డ్రిపు పరికరాలు

**-జగిత్యాల జిల్లా ఉద్యానవ అదికారి కె లత**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (25) :** సబ్సిడీ పైన రైతులకు డ్రిపు పరికరాలు అందచేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఉద్యానవ అదికారి కె లత అన్నారు. శనివారం ఇబ్రహిం పట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం ,ములరాంపూర్ గ్రామాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించి ఉద్యాన పంటల సాగును పరిశీలించారు. రైతుల తోటల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరాలను తనిఖీ చేసి డ్రిప్ వినియోగం పైన రైతులకు అవగాహన కల్పించారు,డ్రిప్ పరికరాలు బిగించుటలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సరి చేయవలసిందిగా కంపెనీ లను ఆదేశించారు,రాయితీ పైన డ్రిప్ సదుపాయం ఉందని ఎస్సి,ఎస్టి రైతుల కు 90శాతం సబ్సిడీ సన్న చిన్నకారు రైతులకు 80శాతం సబ్సిడీ,ఇతర రైతులకు 70శాతం సబ్సిడీ ఉందని , ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖను సంప్రదించాలన్నారు. ఈ క్షేత్ర సందర్శన లో జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి కె.లత,కోరుట్ల నియోజకవర్గ ఉద్యాన అధికారి కె.శ్రీనివాస్,ఉద్యాన విస్తరణ అధికారి శ్రీలత,ఇంజినీర్ సాయి కృష్ణ,డ్రిప్ కంపెనీ సిబ్బంది వెంకటేష్,గణేష్ రైతులు పాల్గొన్నారు.

# ధర్మపురి సమగ్ర అభివృద్ధికి కృషి

**-మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 25 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ధర్మపురి పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ అన్నారు. మున్సిపల్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాగలక్ష్మి మాట్లాడారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో చాలా ఏళ్లుగా కొన్ని సమస్యలు ఉండిపోయాయని వాటి పరిష్కారానికి సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచనలతో మున్సిపల్ కౌన్సిల్ పక్షాన అవసరమైన చర్యలు తీసుకోవడానికి సమావేశంలో నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా ధర్మపురి పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకై స్థలాభావంతో చాలా ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దాని శాశ్వత పరిష్కారానికై తహశీల్దార్ తో చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణ వార సంతలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారులు రోడ్లపై అమ్మకాలు జరుపకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకై పట్టణంలోని పాత బోర్ పంపుల రిపైర్ చేయించడం తోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు నాగలక్ష్మి తెలిపారు. పట్టణములో పిచ్చికుక్కలు పలువురిని తీవ్రంగా గాయపర్చగా కుక్కల నివారణకు తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్,జక్కు పద్మ,ఎస్.సంతోషి,జె.సువర్ణ,చుక్క సంధ్య ,ఓజ్జల లక్ష్మణ్,అయ్యోరి వేణుగోపాల్, కొమిరెల్లి పవన్ కుమార్,విరవేణి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, జగిత్యాల,ఏప్రిల్ 25 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ రంగాలకు చెందిన 26 మంది విశిష్ట సేవలు అందిస్తున్న మహిళ లను సన్మానించారు. ఈ సందర్బంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ మహిళా చట్టాలపై, వృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురయితే కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, మహిళా కార్యదర్శి బి. కరుణ,టీ భీసీ మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు గంగము జలజ,వివిధ సంఘాల మహిళా నాయకురాళ్లు బక్క శెట్టి లక్ష్మి, సింగం పద్మ, బైరి రాధ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ గణేష్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎంపిడిఓగా సిహెచ్ గణేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల 45రోజుల పాటు నూతన ఎంపిడిఓలకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకుని వచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం లో కార్యాలయంలో ప్రభుత్వ పనిదినాలలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు.

# అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా నునావత్ రాజు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్,25 :** మెట్‌పల్లి పట్టణంలోని రాంనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో నునావత్ రాజు అధ్యక్షుడిగా ఎన్నికై కాలనీ ప్రజల్లో ఆనందాన్ని కలిగించారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎడల్లి ప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా కోటగిరి దశరథం,కోశాధికారిగా పి. రమేష్, కార్యదర్శిగా నారాయణ, ప్రచార కార్యదర్శిగా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. అలాగే న్యాయ సలహాదారులుగా జి. రాజేశ్వర్ గౌడ్ సభ్యులుగా సదానందం ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నునావత్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనకు గర్వకారణమే కాకుండా గొప్ప బాధ్యతను గుర్తు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో రాంనగర్ కాలనీ అభివృద్ధిని మరింత వేగంగా సమగ్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. ప్రతి సభ్యుడి సహకారంతో కాలనీ అభివృద్ధిని కొత్త దిశలో తీసుకెళ్లడమే లక్ష్యమని ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాలనీ ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని నునావత్ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 25 :** ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, లు మున్సిపల్ చైర్మెన్ శ్రీమతి వేముల నాగలక్ష్మి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధేయమని, రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేసిందని , రైతులకి కావలసిన అన్ని సదుపాయలన్ని మార్కెట్ యార్డ్ లో కల్పించామని తెలిపారు. వరి దాన్యం కొనుగోలు కేంద్రం ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు లకు మద్దతు ధర ఏ గ్రేడ్ వడ్లకి 2389 , బి గ్రేడ్ వడ్లకి 2369, కల్పిస్తున్నామని రైతులు దళారుల చేతిలో మోసపోకుండ తమ వడ్లని కొనుగోలు కేంద్రంలోనే విక్రయాలు చేయాలని తెలిపారు , ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు ,సూపర్ వైజర్ వెంకటనర్సయ్య పాలకవర్గ సభ్యులు ఎన్నం మధుకర్ రెడ్డి, రఫియొద్దిన్,గంధం రాజయ్య, , రైతులు మరియు హమలిలు తదితరులు పాల్గొన్నారు.

# వైవిధ్యమైన పంటలతోనే ఆర్థికాభివృద్ధి

**-జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి కె. లత**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 25 :** మెట్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి కె. లత క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.చింతలపేట, చౌలమద్ది, రాజేశ్వరరావుపేట తదితర గ్రామాల్లో సాగవుతున్న ఉద్యాన పంటలను పరిశీలించి,రైతులకు అవసరమైన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.చింతలపేట గ్రామంలో రైతులు తొట్ల మహిపాల్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి పాగు చేస్తున్న పుచ్చకాయ, ఇప్ప గంగాధర్ సాగు చేస్తున్న పూల తోటలను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులు కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా, కాలానికి అనుగుణంగా విభిన్నమైన ఉద్యాన పంటలను సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. చౌలమద్ది గ్రామంలో రైతు కనక రాజాం తన మామిడి తోటలో చీడపీడల నివారణకు ఏర్పాటు చేసిన ఫ్రూట్ కవర్లను అధికారి పరిశీలించి,రైతును ప్రత్యేకంగా అభినందించారు.మామిడి కాయల నాణ్యత పెంచేందుకు తీసు కోవాల్సిన సస్యరక్షణ చర్యలను ఈ సందర్భంగా వివరించారు.సతక్కపల్లి, రాజేశ్వరరావుపేట,రామలచక్క పేట గ్రామాల్లో రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన డ్రిప్(బిందు సేద్యం) పరికరాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రిప్ పరికరాల బిగింపులో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని వెంటనే సరిచేయాలని సంబంధిత కంపెనీలను ఆదేశించారు. అనంతరం ఆమె రైతులకు డ్రిప్ సదుపాయంపై ఉన్న రాయితీ వివరాలను వెల్లడించారు.ఎస్సి,ఎస్టీ రైతులకు 90శాతం సబ్సిడీ,సన్న, చిన్నకారు రైతులకు 80శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 70శాతం సబ్సిడీ ఆసక్తి గల రైతులు ఉద్యానశాఖను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. శ్రీనివాస్, ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్, ఇంజనీర్ సాయి కృష్ణ, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు వెంకటేష్, గణేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్‌ను సన్మానించిన మాజీ చైర్ పర్సన్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం నారాయణ రెడ్డికి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. పొన్నాల గార్డెన్స్లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె హాజరై, నూతన చైర్మన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం నారాయణ రెడ్డి నిరంతరం కృషి చేస్తారని, వారి నాయకత్వంలో జగిత్యాల మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దినేష్, తదితర ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**




**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 25 :** గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ సర్వే-రీ సర్వే సందర్భంగా బీర్ పూర్ మండలంలోని నేదునూర్ గ్రామంలో శనివారం భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు (గ్రామసభ) నిర్వహించారు. భూమి రీ-సర్వే చేయుటలో చట్టం పరిధిలో ఉన్న సర్వే అండ్ బౌండరీ యాక్ట్ 1923 గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఈ గ్రామ సభలో నేదునూర్ గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సర్వే అండ్ భూమి కొలతల అధికారి,బీర్పూర్ తహశీల్దార్, మండల సర్వేయర్,మండల గిర్దావర్ రాహుల్, స్థానిక పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత జిపివోలు, స్థానిక సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పాలన అధికారి, నూతనంగా అనుమతి పొందిన సర్వేయర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టిసి బస్సు

**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 25 :**

బీర్ పూర్ మండల కేంద్రంలో శనివారం ఓ ఆర్టిసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న చీర్నేని బుచ్చన్నకు తీవ్ర గాయాలయ్యాయి. చీర్నేని బుచ్చన్న వ్యవసాయ పనులకు తన వాహనంపై వెళ్తున్న క్రమంలో జన్నారం నుండి జగిత్యాలకు వెళ్తున్న ఆర్టిసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిసింది. బీరపూర్ ఎస్ఐ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకారం




**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఏప్రిల్,25 :** కోరుట్ల పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో కొత్తగా బదిలీపై వచ్చిన లక్ష్మీనారాయణ శనివారం సీఐగా బాధ్యతలు స్వీకరించారు. గత రెండు సంవత్సరాలుగా కోరుట్ల సీఐగా విధులు నిర్వహించిన బి. సురేష్ బాబు మెట్ పల్లి సర్కిల్ కార్యాలయానికి బదిలీపై వెళ్లనున్నారు.ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ నారాయణ,సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం సురేష్ బాబు లక్ష్మీనారాయణను సీటుపై కూర్చోబెట్టి బాధ్యతలు అప్పగించారు. ఇరువురు అధికారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి,మల్లాపూర్,ఏప్రిల్ 25 :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత, నర్సయ్య రైతులకు సూచించారు. శనివారం మల్లాపూర్ మండలంలోని సాతారం, చిట్టపూర్, ముత్యంపేట, రాఘవపేట, సిరిపూర్, మొగిలిపేట,దాంరాజ్ పల్లి, గుండంపల్లి, కుస్థాపూర్, రథానాపూర్, ఓబులపూర్ గ్రామాల్లో ప్యాక్స్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆమె స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,తహసీల్దార్ రాంచందర్ ఎంపియం విమోచన, ఏఓ లావణ్య, ప్యాక్స్ సీఈఓలు,మామిడి రాజేశ్వర్ రెడ్డి,బి.రమేష్,పాదం భూమేష్, ఐకెపి సిసిలు,లక్ష్మిరాజం,స్రవంతి, పుష్ప ,సంతోష్,విఓఏలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 25 :** ధాన్యం కొనుగులు వేగవంతం చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శనివారం మెట్లచిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని విట్టంపేట్,రంగారావుపేట్,కెసిఆర్ తండా,రామలచ్చుక్కపేట్,జగ్గా సాగర్ ఆత్మకూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూన గోవర్ధన్ ప్రారంభించారు.దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.ఇందులో పిఐసి నిజాముద్దీన్,ఆర్ఐ ఉమేష్,మరియు సర్పంచులు గుర్రం బాలరాజ్,ఆరెళ్ల లత, సుంకేటి అరుణ,గోపిడి భాగ్యలక్ష్మి,పుల్ల జగన్,చిట్యాల రాజారాం,మార్కెట్ కమిటీ,విడిసి సభ్యులు రైతులు ఉన్నారు.

# నరసింహ సన్నిధిలో నైవేద్య పర్వతం

**-ధర్మపురి అన్నకూట వైభవం**
**-ఆకలి తీర్చే ఆధ్యాత్మిక యజ్ఞం : ధర్మపురి అన్నకూటోత్సవ అంతరార్థం**





**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

ధర్మపురి క్షేత్రం అనగానే గోదావరి నది పరవళ్లు, వైదిక నిలయాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలు, సాంప్రదాయ ఆచరణలు స్ఫురణకు వస్తాయి. ఈ పుణ్యక్షేత్రంలో నిర్వహించే అనేక ఉత్సవాలలో 'అన్నకూటోత్సవం' అత్యంత విశిష్టమైనది,ఆధ్యాత్మిక గరిమ కలిగినది. ఇది కేవలం ఒక ఆచారపరమైన క్రతువు మాత్రమే కాదు; భారతీయ సనాతన ధర్మంలో అన్నానికి ఇచ్చిన ప్రాధాన్యతను,భగవంతుడికి ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఒక మహత్తర సామాజిక-ఆధ్యాత్మిక సంకేతం. ఉపనిషత్తులు ఉద్ఘాటించిన"అన్నం బ్రహ్మ" అనే సూత్రానికి రూపకల్పనే ఈ ఉత్సవం. అన్నకూటోత్సవం అనే పదబంధంలో 'అన్నం' అంటే జీవనాధారమైన ఆహారం,'కూటం' అంటే రాశి లేదా గుట్ట అని అర్థం. అంటే వండిన అన్నాన్ని కొండలా పేర్చి భగవంతుడికి నివేదించడం ఈ ఉత్సవ పరమార్థం. ఈ సంప్రదాయానికి మూలాలు ద్వాపర యుగంలోని శ్రీకృష్ణ పరమాత్మ లీలతో ముడిపడి ఉన్నాయి. ఇంద్రుడి గర్వాన్ని అణచి,ప్రకృతి ఆరాధనను లోకానికి చాటడం కోసం కృష్ణుడు గోవర్ధన గిరి పూజను ప్రారంభించాడు. ఆ సందర్భంలో గోప బాలురతో కలిసి కొండంత అన్నాన్ని సిద్ధం చేసి గిరిరాజైన గోవర్ధనుడికి అర్పించడం ద్వారా 'అన్నకూటం'అనే సంప్రదాయం ఆవిర్భవించింది. ఆ ప్రాచీన వైభవాన్ని,ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావాన్ని ధర్మపురి క్షేత్రంలో కన్నుల పండువగా దర్శించవచ్చు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దక్షిణ భారతదేశంలోని ప్రధాన వైష్ణవ ఆలయాలలో ఒకటి. ఇక్కడ యోగ నరసింహ స్వామి,ఉగ్ర నరసింహ స్వామిరూపాల్లో కొలువైన భగవంతుడికి ఆగమ శాస్త్రోక్తంగా నిత్య కైంకర్యాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా నరసింహ నవరాత్రి ఉత్సవాల సందర్భ పవిత్ర ఘడియల్లో ఈ అన్నకూటోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఉత్సవ నిర్వహణలో అత్యంత కఠినమైన నియమాలు, పవిత్రత పాటించబడతాయి. ఆలయ వంటశాలలో అర్చకులు అత్యంత నియమబద్ధంగా,మంత్రోచ్ఛారణల మధ్య అన్నాన్ని,వివిధ రకాల పిండివంటలను సిద్ధం చేస్తారు. కేవలంఅన్నమే కాకుండా పాయసం,పులిహోర,చక్కెర పొంగలి వంటి షోడశోపచార నైవేద్యాలను విరివిగా తయారు చేస్తారు. శాస్త్ర రీత్యా విశ్లేషిస్తే, అన్నకూటం అనేది ఒక సామూహిక యజ్ఞం వంటిది. తైత్తిరీయ ఉపనిషత్తులో "అన్నం న నింద్యాత్, తద్ వ్రతమ్..అన్నం బహు కుర్వీత" అని చెప్పబడింది. అంటే అన్నాన్ని నిందించ కూడదు,అది ఒక వ్రతం..అన్నాన్ని సమృద్ధిగా పండించాలి,పంచాలి. ఈ ఉపనిషత్ వాక్యాన్ని ధర్మపురి క్షేత్రం అక్షరాలా ఆచరించి చూపిస్తోంది. గర్భాలయం ముందు భాగంలో శుద్ధి చేసిన ప్రదేశంలో వెదురు గంపలతో తెచ్చిన అన్నాన్ని ఒక పర్వతంలా పేర్చుతారు. దానిపై నెయ్యిని ధారగా పోసి,పూలతో అలంకరిస్తారు. ఈ అన్నపు రాశిని 'సాక్షాత్ విష్ణు స్వరూపం'గా భక్తులు భావిస్తారు. వేద పండితులు పురుష సూక్తం,శ్రీసూక్తం,నారాయణ ఉపనిషత్తులను పారాయణం చేస్తుండ గా,మంగళ వాయిద్యాల మధ్య మహా హారతి ఇవ్వడం ఈ ఉత్సవంలో పరాకాష్ఠ. ఈ ఉత్సవం వెనుక ఉన్న సామాజికకోణం కూడా ప్రశంసనీయం. ప్రాచీన కాలంలో పంటలు చేతికి వచ్చిన తరుణంలో, రైతులు తాము పండించిన ధాన్యాన్ని భగవంతుడికి కృతజ్ఞతగా అర్పించేవారు. "తమదైనది ఏదీ లేదు,అంతా దైవ ప్రసాదమే" అనే నిగర్వి భావన ఇందులో నిబిడమై ఉంది. ధర్మపురి వంటి వ్యవసాయాధారిత ప్రాంతాల్లో ఈ ఉత్సవం సామాజిక సమరసతకు వేదికగా మారుతోంది. అన్నకూటం అనంతరం ఆ మహా ప్రసాదాన్ని కులమత భేదాలు లేకుండా, ధనిక పేద తారతమ్యం లేకుండా భక్తులందరికీ పంపిణీ చేస్తారు. "అన్నదానం మహాదానం" అనే నానుడికి ఇది ఒక పరిపూర్ణ రూపం. ఈ ప్రసాదాన్ని స్వీకరించడం వల్ల పాపాలు తొలగి,సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. చారిత్రక గణాంకాలను పరిశీలిస్తే, ధర్మపురిలో ఈ ఉత్సవానికి ఏటా వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. ఒక్కోసారి క్వింటాళ్ల బియ్యాన్ని ఈ అన్నకూటం కోసం ఉపయోగిస్తారు. దేవస్థానం వారు భక్తుల సహకారంతో ఈ మహత్కార్యాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ ఉత్సవ ప్రాచుర్యం పెరగడమే కాకుండా, పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించడానికి రావడం విశేషం. ధర్మపురి క్షేత్రం కేవలం ధార్మిక కేంద్రంగానే కాకుండా,అన్నదానానికి పర్యాయపదంగా నిలుస్తోంది. క్షేత్రంలో దేవస్తానం పక్షాన నిత్యం 400 మంది భక్తులకు నిర్వహించే అన్నదానమే కాకుండా,కన్యకా పరమేశ్వరి ఆకారంలో శ్రీ వాసవి నిత్య అన్నదానం, గోదావరి తీరాన శ్రీ గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, గోదావరి..దేవస్తానం మధ్య మార్గంలో శ్రీ అన్నపూర్ణ సేవా సమితి పక్షాన నిత్యం అన్నదానం చేస్తూ వస్తున్నారు. ఇక్కడ నిత్యం జరిగే అన్నదాన కార్యక్రమాలు ఒక ఎత్తయితే, ఈ వార్షిక అన్నకూటోత్సవం మరొక ఎత్తు. ఇది ఒక ఆధ్యాత్మిక క్రతువుగా ఉంటూనే,ఆకలి లేని సమాజం కోసం మనిషికి ఉండాల్సిన బాధ్యతను గుర్తుచేస్తుంది. మనం గమనించాల్సింది ఏమిటంటే,అన్నకూటోత్సవం అనేది ఆకలి తీర్చే కార్యక్రమం మాత్రమే కాదు,అది ఆత్మను తృప్తిపరిచే ప్రక్రియ. పంచభూతాల సాక్షిగా, గోదావరి నదీ తీరాన, వేద ఘోషల మధ్య జరిగే ఈ ఉత్సవం మానవత్వాన్ని దైవత్వంతో ముడివేస్తుంది. భగవంతుడికి సమర్పించే నైవేద్యం లోకకల్యాణం కోసం ఉద్దేశించ బడింది అనే సత్యాన్ని అన్నకూటం చాటుతుంది. ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి కరుణాకటాక్షాలు అన్నప్రసాదం రూపంలో భక్తులకు చేరడం ఈ క్షేత్ర మహాత్మ్యం. అందుకే ఈ క్షేత్రంలోని అన్నకూటోత్సవం భక్తి ప్రపత్తులకు, సామాజిక బాధ్యతలకు,ప్రాచీన వారసత్వానికి ఒక సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. భవిష్యత్ తరాలకు ఈ సంస్కృతిని అందించడం,అందులోని అంతరార్థాన్ని వివరించడం మనందరి బాధ్యత. ధర్మపురి అన్నకూటోత్సవం నిరంతరం కొనసాగుతూ,లోకమంతటా ఆకలి తీర్చి,అందరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూనే ఉంటుంది.

**ప్రత్యేక పూజలు**

నృసింహ నవరాత్రోత్సవములలో భాగంగా 4వరోజు ఉదయం పురుష సూక్త,శ్రీసూక్త,కల్పోక్త,న్యాస కపూర్వక షోడశ ఉపచార పూజ,సహస్ర నామార్చన,పంచోపనిషత్తుల యుక్త రుద్రాభిషేకము,సామ వేదపారాయణం తో అభిషేక పూజలు మరియు వాస్తు, యోగిని,క్షేత్రపాలక,నవగ్రహ, సర్వతో భద్ర మండల స్థాపిత దేవతా పూజలు, సహస్ర వరుణ కలశ స్థాపన పూజలు, స్థాపిత దేవత హోమాలు మరియు లక్ష్మీనరసింహ మూలమంత్ర హోమాలు, వరుణ మూలమంత్రహోమాలు హోమా లు నిర్వహించారు. దేవస్థాన ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య,అర్చకులు నంబి నర్సింహమూర్తి,నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్,నేరేళ్ళ విజయ్,నంబి అరుణ్ కుమార్,సముద్రాల వంశీ, చక్ర పాణి కిరణ్, నేరేళ్ళ మోహన్, స్థానిక వేద పండితులు పెండ్యాల శంకర్ శర్మ, కొరిడె విశ్వనాథ శర్మ,తాడూరి బాలకిష్టయ్య శర్మ, తాడూరి బలరాం శర్మ, నారంభట్ల ప్రశాంత్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఇబ్రహింపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో అమ్మక పేట్,ఎర్దండి,ములరంపూర్ గ్రామాలలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి,కల్లెడ గంగాధర్, కానుగంటీ లస్య ప్రియలు సహకర సంఘ సిబ్బందితో కలిసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,సిఇఓ మంత్రి సతిష్,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,మాజీ డైరెక్టర్లు,పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు,రైతులు పాల్గొన్నారు.

## కవిత సభకు తరలి వెళ్లిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 25 :** కోల్ బెల్ట్ ప్రాంతం నుండి హైదరాబాద్ లో నిర్వహించే కవిత సభకు తరలి వెళ్లారు. మంథని నియోజక వర్గం నుండి కల్వకుంట్ల కవిత స్థాపించబోయే పార్టీ కోసం కండెం సురేష్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో బారీగా కదిలిన యువత కదిలి వెళ్లడం జరిగింది. వెళ్లిన వారిలో వనీల్ కుమార్,వంశీ,కుమారస్వామి,శ్రీధర్, నంద కిషోర్, ఇమాం,హర్ష,జీవన్,వినయ్,అజీజ్,అఫ్రిది,బబ్బీ సమీర్, అబ్దుల్, తేజ, రిశ్వంత్ అఖిల్, సన్నీ, అర్షిత్ తదితరులు ఉన్నారు.

## సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 25 :** ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిన్న జరిగిన ఆర్టీసీ జేఏసి,యాజమాన్యం,ప్రభుత్వంతో జరిగిన చర్చలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 32 డిమాండ్‌లతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడంతో నిర్మల్ డిపోలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. ఎన్నికల్లో ఆర్టీసీ వారికి ఇచ్చిన హామీలు తీర్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ తొందరగా చేపట్టాలని,చర్చల్లో ఒప్పందాలన్ని సకాలములో చెల్లించాలని ఉద్యోగులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో జేఏసి. రీజినల్ నాయకులు ఆర్. గంగాధర్, కే. రమేష్,రాజేశ్వర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కవిత కొత్త పార్టీ సభకు తరలివెళ్లిన జిల్లా మండల నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 :** తెలంగాణ జాగృతి వ్యవస్థాప అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఆవిర్భావం కాబోతున్న సందర్భంగా మేడ్చల్ జిల్లా అద్వయ కన్వెన్షన్ ముషీరాబాద్‌లో ప్రకటించబోతున్న నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నుండి జాగృతి జిల్లా నాయకులు వరద సతీష్ మండల రీఛార్జ్ కదిరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజు ముషీరాబాద్ సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి నుండి భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి వరద సతీష్ మండల ఇన్చార్జి కదిరే భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ముషీరాబాద్ లో జరగబోయే సభకు పెద్ద మొత్తంలో 33 జిల్లాల నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో, అన్ని వర్గాల ప్రజలకు మహిళలు,స్వచ్ఛందంగా తరలి వస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, తెలంగాణలో జాగృతి నాయకురాలు ప్రశ్నించు"పోరాడు"పరిష్కరించు"అనే నిదానంతో వెళుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీగా ఎదుగుతున్న తరుణంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

**-సిడబ్ల్యుసి ఎదుట హాజరు పరిచేందుకు బాలిక తరలింపు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని పోతిరెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శనివారం అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత ,ఐ . సి.డీ.ఎస్.సిరిసిల్ల సీడీపీఓ ఉమారాణి , సూపర్ వైజర్ వనిత,డీ.సి.పీ.ఓ కవిత చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ స్రవంతి సఖి సెంటర్ పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు.బాలిక తల్లిదండ్రులను వివరాలు అడిగినా వారు సహకరించక పోగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారు.దీంతో అధికారులు బాలిక చదివిన పాఠశాల నుంచి రికార్డులు సేకరించగా, 24-08-2009న జన్మించినట్లు ధృవీకరించారు. బాలిక వయస్సు చట్టపరంగా వివాహానికి తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు



కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపి వేశారు.ఈ సమయంలో బాలిక బంధువులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్వాడి టీచర్ సమాచారం ఇచ్చిందని ఆరోపిస్తూ ఆమెపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించిన ఘటన కూడా జరిగింది.అనంతరం బాలికను బాలల సంరక్షణ కమిటీ ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తుల కు బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అలాంటి వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అంగన్వాడీ టీచర్ పనితీరు బాగాలేదని అధికారులతో వాగ్వివాదా నికి దిగిన గ్రామస్తులు అంగన్వాడి టీచర్ పద్మ పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నుండి నెల నెల ఏమొస్తు



న్నాయి చెప్పడం లేదని ఇవ్వటం లేదని వస్తువుల వివరాల పట్టిక బోర్డు పెట్టడం లేదని సెంటర్ గురించి విద్యార్థుల గురించి ఫిర్యాదు చేద్దామంటే సిడిపిఓ సూపర్వైజర్ ఫోన్ నెంబర్ల బోర్డు అంగన్వాడీ టీచర్ పెట్టడం లేదని గ్రామస్తులు సిడిపిఓ ఉమారాణి సూపర్వైజర్ వనితతో వాగ్వివాదానికి దిగారు,బాల్య వివాహాల గురించి గ్రామస్తులకు అవగాహన సదస్సులు ఎప్పుడన్నా మీరు నిర్వహించారా అని సిడిపిఓ ఉమారాణి సూపర్వైజర్ వనితతో గ్రామస్తులు నిలదీశారు.బాల్య వివాహాన్ని అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేసింది అంగన్వాడిటీచర్ పద్మ అని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

# జనగణన విధులను పారదర్శకంగా నిర్వహించాలి

**-అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు**

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 25 :** సెన్సెస్ 2027 లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణన కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ ఆఫీసర్ వెల్ది కిషన్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన గణన ప్రక్రియలో భాగస్వాములైన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పార



దర్శకంగా విధులను నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పలు ప్రభుత్వ పథకాలకు ఈ డాటా ఉపయోగపడుతుందని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని తెలియ జేశారు.ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ మోడ్‌లో నిర్వహించబడు తుందని అన్ని వివరాలు మొబైల్ లోనే సేకరింపబడతాయని తెలిపారు. రేపటినుండి సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభపడుతుందని ఇందులో ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకుంటే వారికి ఒక ఐడి కేటాయింపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజమల్లు,ఫీల్డ్ ట్రైనర్లు కరుణాకర్ రెడ్డి,బాలాజీ, రెవెన్యూ సిబ్బంది రమేష్,ఖాసీం,సుధాకర్ రెడ్డి ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**-రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర**


**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 25 :** రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధర ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం లోని భూపాలపల్లి మండలంలోని వేషాలపల్లి, కాసింపల్లి,గొర్లవేడు, వజినపల్లి, నేరేడు పల్లి, గుడాడ్ పల్లి, కొంపల్లి, పుల్లూరి రామయ్య పల్లి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు



జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎస్ ఓ,డి ఎం,వ్యవసాయ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్,జిల్లా ఆర్టిఏ మెంబర్ రామచంద్రయ్య, కౌన్సిలర్ మోతే రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల మహేందర్, గురుజాల రవి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**-ఆరు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 25 :** మంథని మండలం కన్నాల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పంచాహ్నిక తిరుకళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 26 ఆదివారం నుండి మే 1 శుక్రవారం వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు,గ్రామ పెద్దలు తెలిపారు. ఏప్రిల్ 26 ఆదివారంఅభిషేకం, కలశస్థాపన,అఖండ దీపారాధన,అంకురారోపణ, దేవతాహ్వానం,ఏప్రిల్ 27సోమవారంఉదయం ధ్వజారోహణం, సాయంత్రం 6:35 కు గోధూళి లగ్నంలో స్వామి వారి కళ్యాణం,ఏప్రిల్ 28మంగళవారం నిత్యవిధి,సాయంత్రం గరుడసేవ,ఏప్రిల్ 29బుధవారంసాయంత్రం పొన్నసేవ, ఏప్రిల్ 30గురువారందోపోత్సవం,మే 1శుక్రవారంఉదయం రథోత్సవం, నాగవెల్లి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరాభవ నామ సంవత్సరం, వైశాఖ శుద్ధ దశమి ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి,కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు,గ్రామ పెద్దలు ఆహ్వానం పలికారు.

## చలివేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 25 :** రామగిరి మండలం రామయ్య పల్లి(భుదవారం పేట)గ్రామములో దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు స్మారకార్థం కాంగ్రెస్ యూత్ నాయకులు సతీష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్బముగా తిరుపతి యాదవ్ మాట్లాడుతు మాజీ స్పీకర్ పెద్దలు శ్రీపాద రావు మంథని ప్రాంతాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం. వారు మన మధ్య లేకపోయినా, వారి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం. ఈ క్రమంలో వారి పేరున చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో రామగిరి తాజా మాజి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య 'కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్ - మాజి ఉపసర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాజమల్లు 'కన్నూరి ఒధేలు 'కనూరి కరుణకర్ మాజీ వార్డు సభ్యుడు షిరియెట్టి అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దేవునూరి రాజేష్.కన్నూరి హరీష్ గఎంజాల స్వామి రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు జాగారి రజిత గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి జయంతోత్సవాలకు అధికారిక గుర్తింపు

**-రాష్ట్ర సీఎంకు ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవిమాత అమ్మవారి జయంతిని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్త చొరవతో అధికారికంగా జరిపించేందుకు అంగీకరించి ఆదివారం రవీంద్ర భారతిలో జయంతి ఉత్సవాలను జరిపేందుకు చర్యలు తీసుకోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాలరమేష్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా జరిపించే వాసవి మాత అమ్మవారి కార్యక్రమా లను విజయవంతం చేయడానికి ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 25 :** అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని,జిల్లా అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026-2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని,వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,డీపీఆర్వో శీలం శ్రీనివాస్,అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్‌కుమార్,మంతెన సమ్మయ్య ,ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్,జి.సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు గన్ను శ్రీనివాస్ గుండెపోటుతో మృతి

**-చెల్పూరులో విషాదం**
**-నివాళులర్పించిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు**
**-పలువురు నేతల సంతాపం**
**-అశ్రునయనాల మధ్య ముగిసిన "గన్ను" అంత్యక్రియలు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 25 :** జమ్మికుంట కేంద్రంగా పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామ నివాసి గన్ను శ్రీనివాస్ (54) శనివారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. 20ఏళ్ల క్రితం చురకలు దినపత్రికలో విలేకరిగా తన ప్రస్థానాన్ని గన్నుశ్రీనివాస్ ప్రారంభించారు. తదనంతరం సాక్షి దినపత్రికలో జమ్మికుంట కేంద్రంగా పనిచేశారు. ప్రస్తుతం ఒక యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నాడు. జమ్మికుంట హుజురాబాద్ ప్రాంతాల్లో గన్ను శ్రీనివాస్‌కు మంచి పేరు ఉంది. అందరితోనూ రాజకీయాలకు అతీతంగా మంచి సంబంధాలు ఉన్నాయి. శ్రీనివాస్‌కు భార్య గీత ఒక కుమారుడు వినయ్ కుమార్తె సోనియా వర్ధిని ఉన్నారు. కుమారుడు కుమార్తె ఇద్దరు ఇంజనీరింగ్ పూర్తి చేసినట్టు తెలుస్తోంది. గతంలో రెండు సార్లు రోడ్డు ప్రమాదం నుండి గన్ను తీవ్రంగా గాయపడి బయటపడ్డాడు. శ్రీనివాస్ మృతితో చెల్పూరులో విషాదం నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీనివాస్ పార్థివ దేహాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. శ్రీనివాస్ పార్థీవదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్సీ బలమూరు వెంకట్, మాజీ ఎమ్మెల్యే వి సతీష్‌కుమార్, కాంగ్రెస్‌నేత వొడితల ప్రణవ్, సామాజికవేత్త సబ్బని వెంకట్, ఆయా పార్టీల నేతలు గుడిపాటి జయపాల్ రెడ్డి, కౌరు సుగుణాకర్ రెడ్డి, వడ్లూరి విజయకుమార్,గందె శ్రీనివాస్, మునిసిపల్ చైర్‌పర్సన్ ఆర్ సుహాసిని గన్ను శ్రీనివాస్ మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, సీనియర్ నేత నగునూరి శేఖర్, ఎడిటర్ ఇమ్రాన్,హుజురాబాద్ జమ్మికుంటలకు చెందిన అన్ని పార్టీల రాజకీయ నేతలు గన్ను శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపారు. ప్రజా సమస్యలను వెలికి తీసి పాత్రికేయం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తు చేసుకున్నారు. చెల్పూర్‌కు చెందిన ప్రముఖ నేతలు పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మహేందర్,ఇరుమళ్ళ రాణి సురేందర్ రెడ్డి,నిమ్స్ బంగారి ఉమేష్, ప్రతాప్, మొలుగూరి సరోజన ప్రభాకర్, కాల్వ రామ రెడ్డి,విశ్రాంత ఎంఈఓ ఈ రామ్ కిషన్ రాజు,ప్రొఫెసర్ ఈ రాం భాస్కర్ రాజు,ఉపాధ్యాయ సంఘంనేత పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి,బృందావన్ దాబా మేనేజర్ కాల్వ పాపిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి కందుల మోహన్ రెడ్డి, జానపద గాయకుడు శనిగరం బాబ్జి, సదానందం,పాత్రికేయుడువిశ్రాంత ఉపాధ్యాయుడు అనుమాస రాజేందర్, విలేఖరి సునీల్, తదితరులు గన్ను శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రాంతం ఒక మంచి పాత్రికేయుడ్ని కోల్పోయిం దని అన్నారు. పాత్రికేయులు కోరం సుధాకర్ రెడ్డి,గడ్డం రాజిరెడ్డి, ఆవునూరి సమ్మయ్య, కట్కూరి మల్లారెడ్డి (రాజపల్లి సర్పంచ్) కేసిరెడ్డి నరసింహారెడ్డి, అల్లి నరేందర్, పోరెడ్డి శంతన్ రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి, మామిడి రవీందర్, కుడికాల సురేష్ బాబు, హర్షవర్ధన్, గడ్డం ధర్మారెడ్డి, కామణి రవీందర్, మండల యాదగిరి, వెంకటేష్, కేసరి మధుకర్, మక్సూద్, రాజు, భరణి, సత్యరాజ్, శ్రీధర్, శ్రీనివాస్, రాములపల్లి సంపత్ టేకుల సాగర్, తదితరులు గన్ను శ్రీనివాస్ మృతికి సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులు బంధువులు మిత్రుల అశ్రునయనాల మధ్య గన్ను శ్రీనివాస్ అంత్యక్రియలు శనివారం సాయంత్రం చెల్పూర్ లో జరిగాయి.



# ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండల రైతులకు పోలీసుల విజ్ఞప్తి

**-ఎల్లారెడ్డిపేట సీఐ ఓ.వెంకటేష్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 25 :** రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి కావున రైతులెవరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాల కారణం కావద్దని తెలిపినారు. ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ.వెంకటేష్ గారు తెలిపినారు .

## ఎల్‌ఓసి మంజూరి చేపించిన ప్రభుత్వ విప్‌కు ధన్యవాదాలు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల తిరుపతికి 1, లక్ష 50 వేలు ఎల్ వో సి మంజూరు చేపించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు శనివారం ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఎనగందుల తిరుపతి అనారోగ్యం బారిన పడగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు దీనితో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఒక్క రోజులోనే ఒక్క లక్షయాభైవేల రూపా యల ఎల్‌ఓసి మంజూరి పత్రాన్ని అందజేశారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ షేక్ సాబేరా బేగం ధన్యవాదాలు తెలిపారు.

## హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ అవరణంలోని కళవేదికలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. హిందూ సమ్మెలనంకు ఎప్రిల్ 29 బుధవారంన అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్,ముఖ్య వక్త మచ్చ జ్యోత్స్న శశిధర్,ప్రధాన వక్త జిన్న సత్యనారాయణ రెడ్డి లు హిందూ సమ్మేళనంకు హజరవుతారని,సమ్మెలనంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,ధర్మ ప్రబోధిత సాంస్కృతిక కార్యక్రమాలు,స్వామీజీ,వక్తల ప్రసంగాలతో హిందూ సమ్మేళనం నిర్వహించను న్నట్లు తెలిపారు. సమ్మెలనంకు డివిజన్ పరిదిలోని అన్ని గ్రామాల హనుమాన్, అయ్యప్ప,శివ తదితర దీక్షాపరులు, యువజన సంఘాలు,భజన బృందాలు, హిందూ సంఘాలు కుటుంబ సభ్యులతో పాల్గొనాలని కమిటీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో మాతలకు జలాభిషేకం



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 25 :** పట్టణంలోని నక్కలగుట్ట శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవంలో భాగంగా శనివారం మాతలకు జలాభిషేకం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని ఝాన్సీ రోడ్ నుంచి ప్రారంభమైన కార్యక్రమం పోచమ్మ దేవాలయం ఆంజనేయ స్వామి ఆలయం మల్లన్న దేవాలయం దుర్గమ్మ దేవాలయం మార్గంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు కొనసాగింది పెద్ద సంఖ్యలో మహిళలు బిందెలతో నీటిని మోసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తూ భక్తి శ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోడేటి విజయ్ కోశాధికారి లవ కుమార్ సంఘ పెద్దలు శేఖర్ సత్యం రవి రాజేందర్ ప్రభాకర్ అశోక్ సురేష్ శంకర్ తదితరుల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ఇప్పుడేం చేద్దాం?

# బిఆర్ఎస్, బిజెపి ఆందోళనలు తీవ్రం

**-డంపింగ్ యార్డ్ పై డోలాయమానంలో కాంగ్రెస్**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

ఒకవైపు బిఆర్ఎస్ మరోవైపు బిజెపి పెద్ద ఎత్తున డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహి స్తుండడంతో కాంగ్రెస్ పార్టీ సందిగ్ధంలో పడినట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని సిరిసపల్లి సమీపంలో డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. డంపింగ్ యార్డ్ తో పెద్ద ఎత్తున కాలుష్యం వస్తుందని, ప్రజలకు రైతులకు నష్టం జరుగు తుందని,భూముల ధరలు తగ్గుతాయని, వాయు జల కాలుష్యం విస్తరిస్తుందని పర్యావరణం దెబ్బతింటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గత నెల రోజులకు పైగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ బిజీ షెడ్యూల్‌లోను రెండుసార్లు హుజురా బాద్ సందర్శించి ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు.ఒకరోజు తన కార్యకర్తలతో పెద్ద ఎత్తున అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు.ఇంతకుముందు డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పెద్ద ఎత్తున ఆందోళన లో నిర్వహించారు.అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తాడంతో పాటు..డంపింగ్ చేస్తారని పరిశీలించారు.గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్య చేశారు.దీక్ష ఒక రోజు బంద్ నిర్వహించారు..పోతిరెడ్డి పేట నుండి హుజురాబాద్ వరకు పాదయాత్ర కూడా చేశారు.మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కూడా జేఏసీ దీక్షల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

**సందిగ్ధంలో కాంగ్రెస్?**

రాష్ట్రంలో అధికారంలో ఉండి సమస్యను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ డంపింగ్ యార్డ్ విషయంలో సందిగ్ధంలో పడినట్టు తెలుస్తోంది.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ మంత్రుల దృష్టికి, సీఎం సలహాదారు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.జిల్లా కలెక్టర్‌ను కలిశారు.అయితే ఈ సమస్యకు పరిష్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల్లో ఉందని..అలాంటప్పుడు మంత్రులను కలిస్తే లాభం లేదని జేఏసీ నేతలు పేర్కొంటున్నారు.కాంగ్రెస్ పార్టీ.. డంపింగ్ యార్డ్ తీసుకువచ్చింది నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమని ఎన్ని ఆరోపణలు చేసినప్పటికీ.. పరిష్కారం మాత్రం అధికారంలో ఉన్న ఆ పార్టీనే చూపించాల్సి ఉందన్న విషయాన్ని జేఏసీ నేతలు,ప్రజా సంఘాల నాయకు లు గుర్తు చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వం నిర్ణయాన్ని వాపస్ తీసుకోకపోతే ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తుందన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు మంత్రులను కలిసి వారితో నేరుగా సీఎంను కలిసి ఇక్కడి ఆందోళనలను సమస్య తీవ్రతను రేవంత్ రెడ్డికి వివరించి డంపింగ్ యార్డ్ ను రద్దు చేయించాలని తద్వారా ప్రజల్లో కాంగ్రెస్పై విశ్వసనీయత పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఆర్టీసీ సమ్మె విషయంలో ప్రభుత్వం సీఎం మంత్రులు వెంటనే స్పందించి చర్చలు జరిపి సమ్మె విరమింప చేశారని..హుజురాబాద్ డంపింగ్ యార్డ్ సమస్య కూడా రెండు లక్షల మందికి సంబంధించిన సమస్య అని.. ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే తప్ప సమస్య పరిష్కరించారా? ప్రభుత్వ తీరు గర్హనీయమని..విడ్డూరంగా ఉందని మండుటెండలో దీక్షలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు పట్టించుకోక పోవడం దారుణమని..రాజకీయాలకు అతీతంగా ప్రజలు అడుగుతున్న అంశంగా దీన్ని గుర్తించాలి తప్ప.. రాజకీయ కోణంలో చూడొద్దని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

**-ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 25 :** బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని, ఈ సామాజిక సమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం, అధికారులు, తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి పనిచేయడం అత్యంత అవసరమని మరియు బాధితులకు సహాయం అందించడం ద్వారా మాత్రమే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టవచ్చని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు గారు అన్నారు.శనివారం కోనరావుపేట మండలంలోని జై సేవాలాల్ భూక్య రెడ్డి తండా(వట్టిమల్ల)లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఇూరూ శ్రీ. పి.లక్ష్మణాచారి గారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ఆశా-2025, కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయబడుతుందని తెలిపారు. బాల్య వివాహం జరగబోతున్నట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు తేలియ జేయాలని కోరారు.ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనే యులు,న్యాయవాది తవుటు మధుసూదన్, గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, ఉప సర్పంచ్ లకవత్ రాజు, ఏఎస్ఐ .ఎన్.తిరుమల బాబు, కానిస్టేబుల్ జగన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్టీల్ ప్లేట్స్ ఉద్యమానికి న్యాయవాది బైరి విజయ్ కుమార్ మద్దతు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 25 :**

సర్పరాజపల్లి గ్రామ సర్పంచ్ నత్తి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న స్టీల్ ప్లేట్స్ ఉద్యమానికి కోరుట్లకు చెందిన సీనియర్ న్యాయవాది ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ బైరి విజయ్‌కుమార్ మద్దతు ప్రకటించారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న కాన్సర్ వ్యాధిని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యానికి హానికరం కాని స్టీల్ ప్లేట్ల వినియోగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ చేపట్టిన ఈ ఉద్య మాన్ని ఆయన అభినందించారు.ఈ మంచి కార్యక్రమంలో నేను కూడా భాగస్వామిని అని తెలిపారు.ఈ సందర్భంగా తన దివంగత తండ్రి కవి రచయిత సామాజికవేత్త రిటైర్డ్ పి జి హెచ్ ఎం బైరి నర్సయ్య స్మారకార్థంగా 100స్టీల్ ప్లేట్లను అందజేశారు. భవిష్యత్తులో కాన్సర్ వ్యతిరేకంగా చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండి సేవలందిస్తానని బైరి విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ దరిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ న్యాయమూర్తి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ

# సన్నవడ్లు మాత్రమే పండించాలి



**-వడ్ల కొనుగోలు కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ నగేష్**

**-రెండు రైస్ మిల్‌లకు ధాన్యం కొనుగోలు చేసేలా అలాట్మెంట్ ఇప్పించాలని కోరిన సర్పంచ్ రమేష్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 :** రాబోయేరోజుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులందరూ సన్నవడ్లు మాత్రమే పండించాలని అందుకు సర్పంచులం దరూ రైతులను ప్రోత్సహించాలని అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి సహాకార సంఘం ద్వారా చేపడుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ వెంటనే సెంటర్‌కు వెళ్లి అడిషనల్ కలెక్టర్‌ను కలిసి నిన్నటి నుంచి వడ్లు కొనుగోళ్ళు జరుగుతున్నాయని రమేష్ విన్నవించారు,గ్రామ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెండు రైస్ మిల్లులకు వరిధాన్యం కొనుగోలు చేసేలా అలాట్మెంట్ జారీ చేయాలని సర్పంచ్ రమేష్‌గౌడ్ కోరారు.రైతుల ధాన్యం నుండి ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుజాత ఆర్ఐ శ్రవణ్ గ్రామరైతులు సెంటర్ ఇంచార్జ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**-ఎల్లారెడ్డిపేట మండలంలో కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలన**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

**రైస్ మిల్లుల్లో తనిఖీ**

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.

